పారదర్శకంగా జగనన్న పాలన

- గడప గడపలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, హిందూపురం సమన్వయకర్త దీపిక

గుడిబండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పారదర్శక పాలన సాగుతోందని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. శుక్రవారం కె.కె.పాళ్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, స్థానిక సర్పంచ్ జగదాంబ అధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. ఇళ్లు మంజూరు చేయాలని, పొలాల రహదారులు అభివృద్ధి చేయాలని పలువురు కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేశారన్నారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన చంద్రబాబు మరోసారి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నా ఏ ఒక్క పని ప్రజలు గుర్తుండిపోయేలా చేయలేదన్నారు. అందువల్ల బాబును ప్రజలు తిరస్కరించారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు గుర్తుండి పోయేలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.



సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

ఆయన బాటలోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగన్న, ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజునాయక్, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్‌లు యంజారేగౌడు, రంగస్వామి, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సుశీల, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కె.శివకుమార్, బీసీ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్లు పాండు, రమేష్, మడకశిర మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, నాయకులు క్రిష్టప్ప, నాగేష్, శంకరప్ప, గోపాల్‌రావు, శ్రీధర్‌స్వామి, జయరామ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు

హిందూపురం అర్బన్: లబ్ధిదారుల ఇంటిముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు.మండలంలోని కెంచనపల్లిలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆమె ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నాగన్న, గంగాధరప్ప ఎర్రాదెప్ప, నాగభూషణం, మారుతితో పాటు మొత్తం 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువాలు వేసి దీపిక పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి, నాయకులు హనుమంతరెడ్డి, బసిరెడ్డి, శ్రీరామిరెడ్డి, ఆదెప్ప, మణి, షాజియా, మారుతి రెడ్డి పాల్గొన్నారు.



హిందూపురం అర్బన్: నియోజక వర్గ సమన్వయకర్త దీపిక సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన కెంచనపల్లి గ్రామస్తులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

హిందూపురం: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణురెడ్డి ఆధ్వర్యంలో ఎంఐఎం, టీడీపీ నుంచి పెద్దసంఖ్యలో ఆజాద్‌నగర్ మైనార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ వేణురెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. రియాజ్, సాదిక్‌బాబా, ఇంతియాజ్,ఫక్రుద్దీన్ దాదాపు 70మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, తలహాఖాన్, సీపీసీ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

పావగడ: కేటి హళ్లి గ్రామంలో ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో గెలిచిన విజేతలకు మాజీ ఎమ్మెల్యే కేఎం తిమ్మరాయప్ప శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. ఈ సందర్భంగా కబడ్డీలో ముగదాళబెట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి, గుజ్జనదు ఎండీఎస్ఆర్ పాఠశాల, సహన పాఠశాల విద్యార్థులు త్రోబాల్ లో ప్రథమ బహుమతి, రిలేలో కేటి హళ్లి జీహెచ్‌పీఎస్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. హెచ్‌ఎం రాఘవేంద్ర, పీఈటి బసవరాజ్, బీఆర్‌పీ రంగస్వామి, సీఆర్పీ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప

బెంగళూరుకు వెళ్లి పింఛన్ అందజేత

లేపాక్షి: మండలంలోని బిసలమానేపల్లిలో వలంటీర్ శైలజ బెంగళూరు వెళ్లి లబ్ధిదారురాలికి పింఛన్ అందజేశారు. గ్రామానికి చెందిన వృద్ధురాలు సరస్వతమ్మ బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని అక్కడే కేర్ సెంటర్‌లో ఉంటోంది. ఆగస్టుకు సంబంధించిన పింఛన్‌ను అందజేయాలని సరస్వతమ్మ ఇంటికి వలంటీర్ వెళ్లగా.. ఆమె ప్రమాదవశాత్తు గాయపడి బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. వలంటీర్ శైలజ సొంత ఖర్చులు పెట్టుకుని గురువారం బెంగళూరుకు వెళ్లి సరస్వతమ్మకు వృద్ధాప్య పింఛన్ మొత్తం అందజేసింది. ఈ సందర్భంగా వృద్ధురాలు వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శైలజ

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

పరిగి: స్థానిక వైఎస్సార్ సర్కిల్ నుంచి పైడేటి రోడ్డు వరకు వర్షం కారణంగా ఏర్పడిన గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఇటీవల నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అక్కడికక్కడే గుంతల రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానిక సర్పంచ్ లక్ష్మీదేవి, సెక్రటరీ సాదిక్‌ను ఆదేశించారు. స్పందించిన వారు శుక్రవారం పైడేటి సర్కిల్ నుండీ పైడేటి రోడ్డు వరకూ మట్టిని తోలించి, చదును చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్, సురేష్‌రెడ్డి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.



పైడేటి సర్కిల్ వద్ద రోడ్డుకు మట్టిని తోలించి, చదును చేయిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

రొళ్ల: మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని హేయఫర్, కామధేను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఆనంద్‌నాయక్, హనుమంతరెడ్డి, వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పి.గొల్లహట్టి గ్రామాల్లో హేయఫర్, కామధేను స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా పి.గొల్లహట్టి, రంగనపల్లి, పిల్లిగుండ్ల తదితర గ్రామాల్లో మొక్కలు పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు దేవి, ఈశ్వరప్ప, కవిత, శ్రీనివాస్, గౌస్, మంజునాథ్ పాల్గొన్నారు.

రెజ్లింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హిందూపురం: వైజాగ్‌లో ఇటీవల నిర్వహించిన ఏపీ సబ్ జూనియర్స్ రెజ్లింగ్ రాప్లింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో హిందూపురానికి చెందిన తొమ్మిదిమంది క్రీడాకారులు ప్రతిభ కనపర్చి గోల్డ్‌మెడల్స్ సాధించారు. కోచ్ శ్రీరంగరాజపల్లి రమేష్ ఆధ్వర్యంలో హిందూపురానకి చెందిన పది మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా తొమ్మిది మంది వివిధ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు.

అండర్-15లో షేక్‌సయ్యద్, ఎస్కే ముబీకుమార్, అస్లం, అండర్-13లో చందన, సుబం, కె.ఆర్.ప్రణవ్, శ్రీచరణ్, ధనుంజయ అండర్-11 లోషేక్ యనియా పోటీల్లో గెలుపొంది ఆల్‌ఇండియా గ్రాప్లింగ్ కమిటీ చైర్మన్ దినేష్‌కపూర్ చేతుల మీదుగా పతాకాలు అందుకున్నారు. రెజ్లింగ్‌లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అభినందించారు. బాలబాలికల తల్లిదండ్రులు, కోచ్ ప్రోత్సాహం శిక్షణతో ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగారని శుక్రవారం పాఠశాలలో అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో చైతన్యగంగిరెడ్డి, లైఫ్‌వరల్డ్ చారిటబుల్‌ట్రస్టు కన్వీనర్ ఉదయ్‌కుమార్, ఎస్‌డిజిఎస్‌కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వైజాగ్‌లో పతకాలు అందుకుంటున్న క్రీడాకారులు

ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

హిందూపురం అర్బన్: చలివెందుల పంచాయతీ రాచపల్లిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. శుక్రవారం గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఆ గ్రామానికి వెళ్లారు. అక్కడ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధికి నిధుల విషయమై ఆమె దృష్టికి తీసుకెళ్లగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దేవదాయ శాఖ మంత్రి సత్యనారాయణల దృష్టికి తీసుకెళ్లి దేవదాయ శాఖ నుంచి రూ.కోటి నిధులు మంజూరుకు కృషి చేశారు. అనంతరం దీపిక, వేణు రెడ్డిని సన్మానించారు. చివరిగా మహేంద్రారెడ్డి కుమార్తె జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, ఆనందరెడ్డి, హనుమంతరెడ్డి, శ్రీరామిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పెనుకొండ రూరల్: మండలంలోని మావటూరులో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుంది. ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని సర్పంచు నాగరాజు కోరారు.

నేడు ప్రకాష్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

పెనుకొండ: ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షుడిగా గొల్లపల్లి ప్రకాష్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 3 గంటలకు ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరవుతారన్నారు. పట్టణంలోని మడకశిర సర్కిల్లోని ఏడీసీసీ బ్యాంక్‌లో ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు.

9న గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఇంటర్వ్యూ

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అక్కౌంట్ అండ్ టాక్సేషన్ కోర్సు బోధించడానికి అర్హులు ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంకాంలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ నెల 9న ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్సులతో ఉదయం 11 గంటలకు హాజరుకావాలన్నారు.

పోలీసు సిబ్బందికి సన్మానం



బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ సుబ్బరాయుడు తదితరులు

గోరంట్ల: ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్తున్న పోలీస్ సిబ్బందిని సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో తోటి సిబ్బంది శుక్రవారం సన్మానించారు. బదిలీపై వెళ్తున్న వారిలో ఎస్ఐ ఇక్బాల్‌బాషా, ఏఎస్ఐ సజ్జప్ప, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుళ్లు సుధాకర్, గోవర్ధన్, భగవాన్, రమణకుమార్, నారాయణస్వామి, కేశవరెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ బాబు, ఏఎస్ఐ మద్దిలేటి, ఏఎస్ఐ ధనుంజయరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అర్థమయ్యేలా బోధించాలి

రొళ్ల: విద్యార్థులకు గుణాత్మక విద్యను అర్థమయ్యేలా బోధించాలని ఎంఈఓ-1 మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం టీడీ పల్లి ప్రాథమికోన్నత, కొడగార్లగుట్ట, కొడగార్లగుట్ట కాలనీ ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. తొలుత ఆయా పాఠశాలలో రికార్డులు పరిశీలించి విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎం నూర్‌బాషా, ఉపాధ్యాయులు ఉన్నారు.

అగళి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎంఈఓ-2 చంద్రశేఖర్ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల ట్యాబ్‌లో బైజూస్ యాప్ కొత్త వర్షన్‌పై అవగాహన కల్పించారు. రికార్డులను, మధ్యాన్న భోజన నాణ్యతను పరిశీలించారు. నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

వైభవంగా పీర్ల స్వాముల జలధి

పావగడ: తాలూకా లోని వైఎస్ హొసకోట గ్రామంలో మొహర్రంలో భాగంగా పీర్ల స్వాముల జలధి ఉత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మూడు దేవాలయాల పీర్ల స్వాములను పెద్ద ఎత్తున ఊరేగించారు. అనంతరం దొరగారి గుడుల వద్ద ఉన్న కుంటలో జలధి నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

7న డివిజన్ స్థాయి 'స్పందన'

గుడిబండ: ఈనెల 7న పెనుకొండ సబ్ కలెక్టర్ అధ్యర్యంలో గుడిబండ మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు, తహసీల్దార్ నాగభూషణం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డివిజన్, మండలస్థాయి అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పర్యావరణ మిత్ర పురస్కారాలు రేపు ప్రదానం

పెనుకొండ: హిందూపురంలో ఈ నెల 6న పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జాబిలి చాంద్‌బాషా శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు హిందూపురంలో ఈ జాతీయ కవితోత్సవం జరుగుతుందన్నారు. 12 మంది పర్యావరణ పరిరక్షకులకు పర్యావరణ మిత్ర పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కవితోత్సవానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వందలాది మంది కవులు పాల్గొని, పర్యావరణ పరిరక్షణపై కవితలు చదువుతారన్నారు. పర్యావరణ మిత్ర పురస్కార గ్రహీతలు అనంతరాముడు, ఆదరణ రామకృష్ణ, మురళీధరరావు, చిన్నారావు, రిజ్వాన్‌బాషా, భూక్యా గోపాల్‌నాయక్, అన్వర్, యమ్మనూరు విజయశ్రీ, మాడుగుల సులోచనాదేవి, భాస్కరరెడ్డి, గంగిరెడ్డి, హనుమంతు తదితర ముఖ్యులు పాల్గొంటారన్నారు.

సమస్యలు పరిష్కరించండి

హిందూపురం టౌన్: ప్రభుత్వాస్పత్రిలో ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్‌కు శుక్రవారం వినతపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి నరసింహప్ప, నాయకులు రామకృష్ణ, ఆశా వర్కర్ల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని సేవలు మరువలేనివి



సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

పెనుకొండ: ఉపాధ్యాయుడు వేణుగోపాలాచార్యుల సేవలు మరువలేనివని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. హిందీ పండిట్‌గా ఉన్న వేణుగోపాల్ ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. అయనకు ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానం చేశారు. ఈ సందర్భగా హిందీ పాఠ్యాంశంలో వేణుగోపాల్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఉపాధ్యాయుడు వేణుగోపాల్ పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని తల్చుకొని భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

లేపాక్షి: మండలంలోని గోపిందేవరపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైఎస్సారసీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ప్రభాకర్, స్థానిక నాయకుడు శ్రీనివాసులు శుక్రవారం ఉదయం భూమి చేశారు. ఇటీవల నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా రూ.20 లక్షల పంచాయతీ నిధులతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మంజునాథ్, తిప్పన్న, బాలు, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

రొళ్ల: రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూల విగ్రహంతో పాటు ఉత్సవ విగ్రహానికి పట్టు వస్త్రాలు వెండి, బంగారు ఆభరణాలు, పూలతో అలంకరణ చేసి మహామంగళ హారతి ఇచ్చారు.

వివాహిత అదృశ్యం

లేపాక్షి: మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన వివాహిత వాణి(25) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మునీర్‌అహమ్మద్ శుక్రవారం తెలిపారు. ఆమె భర్త భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి ఆమె కనబడడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ

మడకశిరరూరల్: రాష్ట్ర ప్రభుత్వం బాలింతలు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని జెడ్పీటీసీ సరోజమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, సర్పంచులు రామలింగమ్మ, ప్రభావతిబాయి, పుట్టమ్మ, మాజీ ఎంపీపీ బజ్జప్ప తెలిపారు. శుక్రవారం గౌడనహళ్లి, అచ్చంపల్లి, చాపార్లపల్లి, కల్లుమర్రి, పెద్దపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు బాబిరెడ్డి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండ: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని సీడీపీఓ పద్మావతి, మోరుబాగల్ సర్పంచ్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మోరుబాగల్, సి.సి.గిరి తదితర అంగనవాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలతో పాటు గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు ఇకపై ఇంటి వద్దకే బియ్యం, మంచినూనె, పాలు, బేడలు, కోడిగుడ్లు తదితర వస్తువులు పంపిణీ చేస్తారన్నారు.

అమరాపురం: తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని సీడీపీఓ పద్మావతి ఎంపీపీ ఈరన్న పేర్కొన్నారు. శుక్రవారం తమ్మడేపల్లి, అమరాపురంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ గిరిజమ్మ అధ్యక్షతన అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌ను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, సర్పంచ్ గిరిజమ్మ, ఎంపీటీసీలు నారాయణప్ప, నరసింహమూర్తి, సూపర్‌వైజర్ కమలమ్మ, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



హిందూపురం టౌన్: తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న చిన్నపిల్లల వైద్యులు

రొళ్ల: జీబీ హళ్లి అంగనవాడీ కేంద్రాల్లో శుక్రవారం సర్పంచ్ కరియమ్మ గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దారెడ్డి, రవికుమార్, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అగళి: రావూడి, మధూడి, ఇరిగేపల్లిలో శుక్రవారం తల్లిపాలు వారోత్సవాలు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ లీలావతి తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలతో శ్రీరామరక్ష

హిందూపురం టౌన్: పిల్లలకు తల్లిపాలు శ్రీరామరక్ష అని ప్రభుత్వాస్పత్రి చిన్నపిల్లల వైద్యులు శ్రీకాంతి, అఫ్తాబ్, సుకన్య, హేమ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలోని మాతాశిశు కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల విశిష్టతపై చిన్నపిల్లల సర్జన్ డాక్టర్ లింగన్న ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ శిశువు జన్మించినప్పటి నుంచి మొదటి ఆరునెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెండు సంవత్సరాల వయసు వరకూ పోషకాహారం, తల్లిపాలు అందించాలన్నారు. తద్వారా బిడ్డ సంపూర్ణ ఎదుగుదల, ఆరోగ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పీపీ యూనిట్, ఎస్ఎన్‌సీయూ సిబ్బంది, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ సంపూర్ణ పోషణ'తో ఆరోగ్యం

రొద్దం: వైఎస్సార్ సంపూర్ణ పోషణతో గర్భిణులు,బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ పరమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. శుక్రవారం మండలంలోని సానిపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు, బాలంతలు, గర్భిణులకు ఇంటికే రేషన్ బియ్యం పంపిణీ ఉంటుందన్నారు. అనంతరం పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. తల్లిపాల వారోత్సవాలపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాల వర్కర్లు, పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

పరిగి: మండలంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు.శుక్రవారం శ్రీరంగరాజుపల్లి, మోదా గ్రామాల్లో సర్పంచ్ మల్లక్క, అరుణ, వైస్ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లు అందించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కిరణ్, కృష్ణారెడ్డి, మోహన్ మంజు, ఎంపీటీసీ అంజి, గోపాల్ తదితరులు, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధురాలి నగల అపహరణ

పావగడ: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పి రొప్పంలో ఓ వృద్ధురాలికి అపరిచితులు మాయమాటలు చెప్పి బంగారు నగలు అపహరించారు. వివరాలు.. వృద్ధురాలు లక్ష్మమ్మ శుక్రవారం గ్రామ శివారులో గొర్రెలు మేపుతుండగా బైక్‌పై ఇచ్చిన ఇద్దరు అపరిచితులు ఆమెతో మాటలు కలిపి మీ కుమారుడికి లోన్ మంజూరైందని, దాని కోసం రూ.10 వేలు అవసరమన్నారు. తన దగ్గర అంత సొమ్ము లేదని తేల్చి చెప్పింది. మీ కుమారుడు ఫోన్‌లో మాట్లాడతాడు అని మొబైల్ ఆమె చెవి వద్ద ఉంచారు. ఆమె కుమారుడి గొంతుతో మాట్లాడిన అపరచితుడు మెడలోని 6 గ్రాముల బంగారు కమ్మలు, చైన్‌ను వారికి ఇమ్మని చెప్పాడు. ఆమె అలాగే చేసింది. అనంతరం విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

క్లుప్తంగా

బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సమన్వయకర్త దీపిక

లేపాక్షి: మండలంలోని కంచిసముద్రం-బయన్నపల్లి గ్రామాల వద్ద పడిపోయిన బ్రిడ్జి నిర్మాణం కోసం హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎస్ దీపిక శుక్రవారం ఉదయం భూమి పూజ చేశారు. గత ఏడాది భారీ వర్షాలకు బ్రిడ్జి పడిపోవడంతో బయన్నపల్లి, బసనపల్లి గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను సమన్వకర్త దృష్టికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తీసుకెళ్లడంతో ఆమె భూమి పూజ చేశారు. మండల పరిషత్ నిధులతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, నాయకులు వెంకటేష్, శ్రీరామిరెడ్డి, గోపాలప్ప, శ్రీనివాసరెడ్డి, అడివన్న, ఆనంద్, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ శుద్ధనీరు



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూస్ అధికారి సురేష్‌బాబు

హిందూపురం అర్బన్: కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హర్ ఘర్ జల్ ఉత్సవ్ (ప్రతి ఇంటికీ నీరు) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ శుద్ధనీరు అందజేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సురేష్ బాబు అన్నారు. మండలంలోని తూమకుంటలో ఇంటింటికీ కుళాయిల ద్వారా శుద్ధనీరందించే లక్ష్యం పూర్తవడంతో పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ గ్రామంలో 546 ఇళ్లు ఉండగా.. అన్ని ఇళ్లకూ కుళాయిల ద్వారా సురక్షిత నీరు అందించామన్నారు. ఏఈ దివ్య, ఎంపీటీసీ షమీం, చక్కీరప్ప, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

లేపాక్షి: అనఘాదత్త ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలకు రూ.15 వేలు విలువ చేసే 175 మొక్కలను ఎస్ఎస్ఆర్ఓ పాఠశాల ఆవరణలో శుక్రవారం పంపిణీ చేశారు. ఎంఈఓలు నాగరాజు, కుళ్లాయప్ప, ట్రస్ట్ సభ్యులు విశ్వేశ్వరయ్య, రాజేశ్వరిదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న దృశ్యం

పరిగి: మండలంలోని శ్రీరంగరాజుపల్లిలో శుక్రవారం హిందూపురానికి చెందిన ప్రముఖ కంటి ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ జింకా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక సచివాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లక్క, వైస్ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ పార్లమెంటరీ కార్యదర్శి కిరణ్, కృష్ణారెడ్డి ప్రారంభించారు. పలువురికి కంటి పరీక్షలు చేసి, అనంతరం శస్త్ర చికిత్సలకు ఆస్పత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకుడు నాగరాజు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

హిందూపురం: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక సూచించారు. స్థానిక వివేకానంద మిలినీయం స్కూల్ విద్యార్థులు నేషనల్ త్రోబాల్ చాపింయన్ షిప్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించడంతో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన షేక్ సీఫాఅంజుమ్, రక్షిత్‌కు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్, ప్రిన్సిపాల్ హరిష్, పీఈటీ ఇమ్రాన్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు వేణురెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, కోఆప్షన్ సభ్యులు సువర్ణమ్మ, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా వరదరాజు



తహసీల్దార్‌ను అభినందిస్తున్న దృశ్యం

పావగడ: స్థానిక తాలూకా కార్యాలయంలో నూతన తహసీల్దార్ గా డీఎస్ వరదరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విధాన సభ ఎన్నికలలో భాగంగా ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ వరదరాజు తుమకూరు డీసీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. అనంతరం కోలార్ నుంచి కేఎస్ సుజాత ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం సుజాత తన సొంత స్థలానికి వెళ్లగా వరదరాజు బదిలీపై పావగడకు వచ్చారు.